# ۱۳ـ كِتَابُ حَمْدِ اللهِ تَعَالٰى وَشُكْرِهِ

# దైవస్తోత్రం- దైవం పట్ల కృతజ్ఞతల ప్రకరణం

**242వ అధ్యాయం**

## ٢٤٢- باب فضل الحمد والشكر

## స్తోత్రం - కృతజ్ఞతల వైశిష్ట్యం

قال الله تعالى: ﴿فَاذْكُرُونِي أَذْكُرْكُمْ وَاشْكُرُوا لِي وَلَا تَكْفُرُونِ﴾[البقرة: ١٥٢] قال الله تعالى: ﴿لَئِن شَكَرْتُمْ لَأَزِيدَنَّكُمْ﴾ [إبراهيم: ٧] وَقَالَ تَعَالَى: ﴿وَقُلِ الْحَمْدُ لِلَّهِ﴾ [الإسراء: ١١١] وقَالَ تَعَالَى: ﴿وَآخِرُ دَعْوَاهُمْ أَنِ الْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ﴾ [يونس: ١٠].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"మీరు నన్ను జ్ఞాపకం పెట్టుకోండి. నేను మిమ్మల్ని జ్ఞాపకం పెట్టుకుంటాను. నాకు కృతజ్ఞతలు తెలుపండి. చేసిన మేలును మరువకండి." *(అల్ బఖర: 152)*

"మీరు గనక కృతజ్ఞులయితే నేను మిమ్మల్ని ఇంకా ఎక్కువగా అనుగ్రహిస్తాను." *(ఇబ్రాహీమ్-7)*

"చెప్పండి, స్తోత్రం దేవునికే చెల్లుతుంది." *(బనీ ఇస్రాయీల్: 111)*

"విశ్వాసుల ప్రతి మాటకు ముగింపు ఇలా ఉంటుంది: స్తోత్రమంతా సకల లోకాల ప్రభువైన అల్లాహ్‌కు మాత్రమే." *(యూనుస్: 10)*

### ముఖ్యాంశాలు

దేవుణ్ణి జ్ఞాపకం పెట్టుకోవటమంటే ఆయనకు విధేయత చూపటం, సంతోష సమయాల్లో, విచార ఘడియల్లో, సర్వకాల సర్వావస్థల్లోనూ ఆయన్నే ఆరాధించటం, ఆయన ముందు తప్ప ఇతరుల ముందు చెయ్యి చాపకుండా ఉండటం. అలా చేసేవారిని దేవుడు కూడా జ్ఞాపకముంచుకుంటాడు. అంటే వారు మంచి స్థితిలో ఉంటే వారి స్థితిని మరింత సుఖ మయం చేస్తాడు. తన కరుణాకటాక్షాలతో వారిని చల్లగా ఉంచుతాడు. ఒకవేళ వారు కష్టాల్లో

ఉంటే ఆ కష్టాల నుండి వారిని గట్టెక్కిస్తాడు. తమకు లభిస్తున్నవన్నీ దేవుడు ప్రసాదించినవేనని మనసారా అంగీకరించటాన్ని కృతజ్ఞత అంటారు. ఈ కృతజ్ఞత రెండు విధాలుగా ఉండవచ్చు. నోటితో దేవుణ్ణి స్తుతిస్తే అది నోటి పరమైన కృతజ్ఞత అవుతుంది. దైవాజ్ఞల్ని అమలు పరుస్తే అది ఆచరణాత్మకమైన కృతజ్ఞత అవుతుంది. పై రెండు విధాలుగానూ దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. లేకపోతే అది దైవం పట్ల కృతఘ్నత అవుతుంది. కృతఘ్నత చాలా పెద్ద పాపం.

١٣٩٤ ـ وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ النَّبِيَّ ﷺ أُتِيَ لَيْلَةَ أُسْرِيَ بِهِ بِقَدَحَيْنِ مِنْ خَمْرٍ وَلَبَنٍ، فَنَظَرَ إِلَيْهِمَا فَأَخَذَ اللَّبَنَ، فَقَالَ جِبْرِيلُ ﷺ: «الحَمْدُ للهِ الَّذِي هَدَاكَ لِلفِطْرَةِ لَوْ أَخَذْتَ الخَمْرَ غَوَتْ أُمَّتُكَ» رواه مسلم.

1394. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం)కు మేరాజ్ యానం చేయించబడినరోజు ఆయన ముందు రెండు పాత్రలు ఉంచబడ్డాయి. వాటిలో ఒకటి మద్యంది-రెండోది పాలది. దైవప్రవక్త (సల్లం) వాటివైపు (పరీక్షగా) చూసి పాలపాత్ర ఎత్తుకున్నారు. అప్పుడు జిబ్రయీల్ (అలైహి) "మిమ్మల్ని సహజత్వం వైపు ప్రేరేపించిన దేవుడే స్తోత్రానికి అర్హుడు. మీరు మద్యం పాత్ర ఎత్తుకున్నట్లయితే మీ అనుచర సమాజం భ్రష్టత్వానికి గురయ్యేది" అని అన్నారు. (ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని విశ్వాసాల ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

1) ఇస్లాం సహజమైన ధర్మం. సహజత్వాన్ని ప్రేమించే, నిష్కల్మషత్వంతో ఆలోచించే వారెవరూ ఈ ధర్మాన్ని తృణీకరించలేరు. 2) దేవుడు తమకు మంచి పనులు చేసే సద్బుద్ధినీ, సౌభాగ్యాన్ని ప్రసాదిస్తే అందుకుగాను దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. 3) మద్యపానం ఎన్నో చెడులకు దారితీస్తుంది. అందుకే దాన్ని 'ఉమ్ముల్ ఖబాయిస్' (చెడుల తల్లి) అని అంటారు. 4) సంఘటనల్ని మంచి శకునాలుగా భావించటంలో తప్పులేదు.

١٣٩٥ ـ وَعَنْهُ عَنْ رسولِ اللهِ ﷺ قَالَ: «كُلُّ أَمْرٍ ذِي بَالٍ لا يُبْدَأُ فِيهِ بِـ:

1395. హజ్రత్ అబూహురైరా (రజి)గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: దైవాన్ని

الحَمْدُ للهِ فَهُوَ أَقْطَعُ» حديثٌ حَسَنٌ، رواهُ أَبو داود وغيرُهُ.

స్తుతించకుండా ప్రారంభించబడిన ప్రతి ముఖ్యమైన పనీ అసంపూర్ణంగానే మిగిలి పోతుంది.

ఈ హదీసు హసన్ కోవకు చెందినది. దీనిని అబూదావూద్ తదితరులు వెలికి తీశారు.

*(సుననె అబూదావూద్‌లోని సంస్కార ప్రకరణం - సుననె ఇబ్నెమాజాలోని నికాహ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

వేరొక ఉల్లేఖనంలో 'బిస్మిల్లాహ్'తో ప్రారంభించబడని ముఖ్యమైన పని అశుభంగా మిగిలిపోతుందని చెప్పబడింది. షేఖ్ అల్‌బానీ గారు ఈ రెండు హదీసులనూ అస్పష్టమైనవిగా, ఆధారాల రీత్యా బలహీనమైనవిగా ఖరారు చేశారు. అయితే ముర్సల్‌గా (అంటే తాబయీన్లు నేరుగా దైవప్రవక్త నుంచి చేసిన కథనం ప్రకారం) ఆ విధంగా దైవస్తోత్రం చేయటం సరైనదేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఏమయినప్పటికీ ప్రతి పనికీ ముందు దైవనామాన్ని ప్రస్తావించు కోవటం లేదా దైవాన్ని ప్రస్తుతించుకోవటం అభిలషణీయమన్న విషయంలో మాత్రం ఎలాంటి సందేహం లేదు.

١٣٩٦ ـ وَعَنْ أَبي مُوسى الأَشْعَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِذا مَاتَ وَلَدُ العَبْدِ قَالَ اللهُ تَعالى لِمَلائِكَتِهِ: قَبَضْتُمْ وَلَدَ عَبْدِي؟ فَيَقُولُونَ: نَعَمْ، فَيَقُولُ: قَبَضْتُمْ ثَمَرَةَ فُؤَادِهِ؟ فَيَقُولُونَ: نَعَمْ، فَيَقُولُ: فَمَاذَا قَالَ عَبْدِي؟ فَيَقُولُونَ: حَمِدَكَ وَاسْتَرْجَعَ، فَيَقُولُ اللهُ

1396. హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: దాసుని సంతానం మరణించినప్పుడు దేవుడు తన దూతల్ని, "మీరు నా దాసుని బిడ్డ ప్రాణాలు తీశారా?" అని అడుగుతాడు. దూతలు 'అవున'ంటారు. దేవుడు మళ్ళీ "అతని హృదయ ఫలాన్ని కోశారా?" అని అడుగుతాడు. దైవ దూతలు 'ఔన'ంటారు. "మరి దానికి నా దాసుడు ఏమన్నాడు?" అని అడుగుతాడు దేవుడు. దానికి దూతలు

تعالى: ابْنُوا لِعَبْدِي بَيْتاً في الجَنَّةِ، وَسَمُّوهُ بَيْتَ الحَمْدِ» رواهُ الترمذي وقالَ: حديثٌ حسنٌ.

సమాధానమిస్తూ, "అతను నిన్ను స్తుతించాడు. ఆ తర్వాత 'ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్' (మేము అల్లాహ్ వారము. మేమంతా ఆయన వైపుకు మరలిపోవలసిన వారము) అని అన్నాడు" అని చెబుతారు. అప్పుడు దేవుడు, "అయితే నా దాసుని కోసం స్వర్గంలో ఒక ఇల్లు నిర్మించండి. దానికి 'బైతుల్ హమ్ద్' (స్తోత్ర గృహం) అని పేరుపెట్టండి" అని దూతల్ని ఆజ్ఞాపిస్తాడు. *(తిర్మిజీ- హసన్)*

*(సునవె తిర్మిజీలోని జనాయెజ్ ప్రకరణం)*

١٣٩٧ ـ وعنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِنَّ اللهَ لَيَرْضَى عَنِ العَبْدِ يَأْكُلُ الأَكْلَةَ فَيَحْمَدُهُ عَلَيْهَا، وَيَشْرَبُ الشَّرْبَةَ، فَيَحْمَدُهُ عَلَيْهَا» رواهُ مسلم.

1397. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఏదయినా తిన్నప్పుడు దైవానికి కృతజ్ఞతలు తెలుపుకునే వాడు, ఏదయినా పానీయం తాగినప్పుడు దైవానికి కృతజ్ఞతలు తెలుపుకునే దాసుని పట్ల దేవుడు ప్రసన్నుడౌతాడు. *(ముస్లిం)*

## ముఖ్యాంశాలు

ఈ హదీసు ఇంతకుముందు 'సత్కార్య మార్గాలు అనేకం' అనే అధ్యాయంలో కూడా వచ్చింది. మనం తీసుకునే అన్నపానీయాలు అవి ఎక్కువైనా, తక్కువైనా వాటిని సేవించినందుకు దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవాలని ఈ హదీసు ప్రబోధిస్తోంది.